విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా
స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల
వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189



RNI: TEL TEL 12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్,జగిత్యాల సోమవారం 9 జూన్ 2025 పేజీలు : 4 వెల : 2.00


## ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో కొత్త రేషన్
# కార్డుల రాకతో ప్రజల ఆనందం




ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా మూడు నెలల రేషన్ బియ్యం పంపిణీతోపాటు కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియ ముమ్మరంగా సాగుతోంది.ఇప్పటివరకు 53,890 కొత్త కార్డులు ఇవ్వగా, కొత్త, పాత కార్డుల్లో కలిపి 2,31,767 మంది పేర్లను చేర్చారు. రేషన్?కార్డులు ఇవ్వడం నిరంతర ప్రక్రియ అని సివిల్?సప్లయ్?అధికారులు తెలిపారు. బీఆర్ఎస్ సర్కార్ తొమ్మిదిన్నరేళ్ల పాలలో కొత్త కార్డులు అరకొరగా మంజూరు చేసిన విషయం తెలిసిందే.చివరి ఐదేళ్లలో ఒక్కటి కూడా జారీ చేయకపోవడంతో కొత్తగా పెళ్లయిన జంటలు రేషన్ కార్డుల కోసం ఎదురుచూశాయి. కొందరికి కార్డులు ఉన్నప్పటికీ తమ పిల్లల పేర్లు చేర్చకపోవడంతో ఇబ్బందులకు గురయ్యారు. ఈ క్రమంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ప్రజాపాలనతోపాటు మీ సేవ కేంద్రాల్లో అప్లికేషన్లు తీసుకున్న అధికారులు.. రెండు నెలలుగా ఫీల్డ్ లో వెరిఫై చేస్తూ కొత్త కార్డులు ఇస్తున్నారు. పాత కార్డుల్లో కుటుంబసభ్యుల పేర్లు చేరుస్తున్నారు. ఏళ్లుగా రాని రేషన్ కార్డులు ఇప్పుడు రావడంతో లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## కొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవస్థానంలో భక్తుల కోలాహలం




కొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవస్థానం ఆదివారం సెలవు దినం కావడంతో భక్తులతో కిటకిటలాడింది. కొమురవెల్లి మల్లికార్జున స్వామి వారిని సుమారు 25వేల మంది భక్తులు ఆలయానికి వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. శనివారం సాయంత్రం నుంచే కొమురవెల్లికి చేరుకున్న భక్తులు ఆదివారం స్వామి వారిని దర్శించుకోవడంతో పాటు అభిషేకాలు, పట్నాలు, అర్చన, ప్రత్యేక పూజలు, ఒడి బియ్యం, కేశఖండన, గంగరేగు చెట్టు వద్ద ముడుపులు కట్టడం వంటి మొక్కులు చెల్లించుకోవడంతో పాటు మరికొందరు భక్తులు స్వామి వారి నిత్య కల్యాణోత్సవంలో పాల్గొన్నారు. అలాగే కొండపైన ఉన్న ఎల్లమ్మను దర్శించుకోవడంతో పాటు మట్టి పాత్రలతో అత్యంత భక్తిశ్రద్ధలతో బోనం తయారు చేసి మొక్కులు తీర్చుకున్నారు. మరికొందరు రాతిగీరలు వద్ద ప్రదక్షిణలు, కోడెల స్తంభం వద్ద కోడెలు కట్టి పూజలు నిర్వహించారు. ఆలయ ఈవో అన్నపూర్ణ, ఏఈవో బుద్ధి శ్రీనివాస్, సిబ్బంది, ప్రధానార్చకుడు మహాదేవుడి మల్లికార్జున్, సూపరింటెండెంట్లు శ్రీరాములు, సురేందర్‌రెడ్డి, సిబ్బంది, అర్చకులు, ఒగ్గు పూజారులు, భక్తులకు సేవలందించారు.

## తిరుపతిలోని విష్ణునివాసం, శ్రీనివాసం
## భూదేవి కాంప్లెక్స్‌లో ప్రత్యేక కౌంటర్ల ద్వారా జారీ



కలియుగ దైవం తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామిని దర్శించుకునేందుకు నిత్యం వేలాది మంది భక్తులు తరలివస్తారు. తిరుమల శ్రీవారిని దర్శించుకుంటే సకల పాపాలు హరించి పోతాయని భక్తులు విశ్వసిస్తారు. ఈ క్రమంలో కాలినడకన తిరుమల శ్రీవారి సన్నిధికి చేరుకుని భక్తి శ్రద్ధలతో మొక్కులు చెల్లించుకుంటారు. ఇక వేసవి కాలంలో భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుందనే విషయం తెలిసిందే. ఈ తరుణంలో తిరుమలలో జూన్ 6వ తేదీ నుంచి అలిపిరిలోని భూదేవి కాంప్లెక్స్ ద్వారా శ్రీవారి సర్వదర్శనం టోకెన్లు జారీ చేస్తున్నారు. ఈ క్రమంలో శ్రీవారి సమయ నిర్దేశిత సర్వదర్శనం క్యూలైన్‌లో వెళ్లి దర్శించుకునేలా టీటీడీ ఏర్పాట్లు చేసింది. టీటీడీ సర్వదర్శనం టోకెన్లను తిరుపతిలోని విష్ణునివాసం, శ్రీనివాసం, భూదేవి కాంప్లెక్స్‌లో ప్రత్యేక కౌంటర్ల ద్వారా జారీ చేస్తోంది. అయితే శ్రీవారి భక్తులు సర్వదర్శనం టోకెన్లు పొందేందుకు క్యూలైన్లలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. భూదేవి కాంప్లెక్స్ కౌంటర్ వద్ద శాశ్వత షెడ్ల క్యూలైన్‌లోకి వెళ్లడానికి భక్తులు ఉదయం 11 గంటల నుంచి ఎండలో నిరీక్షించారు. మధ్యాహ్నం 12.30కి టీటీడీ సిబ్బంది గేట్లు తీశారు. దీంతో భక్తులంతా ఒక్కసారిగా లోపలికి చొచ్చుకెళ్లడంతో తోపులాట జరిగింది. ఈ క్రమంలో చిన్నారులు, వృద్ధులు తీవ్ర అవస్థలు పడ్డారు. ఈ నేపథ్యంలో కొండపై క్యూలైన్లలో టోకెన్ల కోసం గంటల తరబడి వేచి నిల్చోవాల్సి వస్తుందనీ భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## కొవిడ్ కేసులు పెరుగుతున్న సందర్భంలో
# రాష్ట్రప్రభుత్వం అప్రమత్తం



దేశంలో కొవిడ్ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. కరోనా వ్యాప్తిని ఎదుర్కొనేందుకు సన్నద్ధమైంది. ఈ క్రమంలో టెస్టింగ్ కిట్లు, మాస్కులు, శానిటైజర్లు, ఔషధాలను అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఇటీవల జరిగిన ఓ సమీక్షలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశించారు. ఆ మేరకు రాష్ట్ర ప్రజారోగ్య సంచాలకుడి విభాగం తాజాగా తెలంగాణ రాష్ట్ర వైద్య సేవలు, మౌలిక సదుపాయాలభివృద్ధి సంస్థకి ఇండెంట్ పెట్టింది. దీంతో టీజీఎంఎసఐడీసీ రంగంలోకి దిగింది. బోధనాస్పత్రుల్లో కొవిడ్ చికిత్సకు అవసరమైన ఔషధాల అవసరం ఏ మేర ఉందనే అంశంపైనా దృష్టిసారించింది.కొవిడ్ నిర్ధారణకు ఆర్టీపీసీఆర్, ర్యాపిడ్ యాంటీ-జెన్ కిట్లను వినియోగిస్తారు. ఐదు వేల ఆర్టీపీసీఆర్, 10 లక్షల ర్యాపిడ్ కిట్ల కోసం టెండర్లకు టీజీఎంఎసఐడీసీ ఆహ్వానించింది. ఈ నెల 9తో టెండర్ల ప్రక్రియ ముగుస్తుందని అధికారులు తెలిపారు. దీంతోపాటు ఎన్-95 మాస్కులు 7.35 లక్షల మేర అందుబాటులో ఉండగా 10.32 లక్షల సాధారణ(సర్జికల్) మాస్కులు, శానిటైజర్ల కోసం టెండర్లను ఆహ్వానించారు. 7.5 కోట్ల పారాసిటమాల్ మాత్రలు, 35.6 లక్షల అజిత్రోమైసిన్, 1.43 కోట్ల అమోక్సిలిన్(యాంటీబయాటిక్స్), 6.5 కోట్ల విటమిన్ బీ/జింక్, 1.06 కోట్ల విటమిన్ సీ, 37.3 లక్షల లివోసిట్రాజిన్ ట్యాబ్లెట్లు, 16.27 లక్షల యాంబ్రోక్సెల్ సిరప్ సీసాలు సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించారు. అందుబాటులో ఔషధాలు...కొవిడ్ చికిత్సకు అవసరమయ్యే అన్ని రకాల ఔషధాలు అందుబాటులో ఉన్నాయి. ఎటువంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సన్నద్ధంగా ఉన్నాం. టెండర్లు ఆహ్వానించిన ర్యాపిడ్ టెస్టింగ్ కిట్లు, శానిటైజర్లు, సర్జికల్ మాస్కులు త్వరలో అందుబాటులోకి వస్తాయి.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను
స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA


## ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ



**జమ్మికుంట, జూన్ 08( మన వార్త ప్రతినిధి):** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 8 వార్డులో ఇందిరమ్మ ఇల్లు మంజూరైన బావంట్లపల్లి శోభా భూమిలో ఇంటి నిర్మాణం కొరకు ఆదివారం ముగ్గు పోసి భూమి పూజ చేశారు. ఆ కుటుంబ సభ్యులకు ఇందిరమ్మ పేరిట బట్టలు పెట్టి వారిని సత్కరించి ఇందిరమ్మ గృహ నిర్మాణం చేపట్టే విషయంలో వారికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో 8వ వార్డు ఇందిరమ్మ ఇండ్ల కమిటీ అధ్యక్షురాలు యగ్గని కవిత, సొసైటీ చైర్మన్ పొనగంటి సంపత్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు యగ్గని శ్రీనివాస్, ఇందిరమ్మ ఇండ్ల కమిటీ మెంబర్ ఎండి లల్లు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# మృగశిర సందడి
## నోరూరించే పచ్చి చేపల పులుసు



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మృగశిర కార్తె సందర్భంగా చేపలకు పెరిగిన గిరాకీ. మృగశిర కార్తె ఆదివారం నుంచి ప్రారంభమైంది. మృగశిర కార్తె అంటేనే గుర్తుకొచ్చేది చేపలు. ఈ కార్తె ఆరంభం రోజున చేపలు తినడం ఆనవాయితీ. దీర్ఘకాలిక అనారోగ్యాలకు విరుగుడుగా మృగశిర రోజున పచ్చి చేపల పులుసు లేని ఇల్లంటూ ఉండదనుకోండి. ఉబ్బసం, ఆయాసం ఉన్నవారు ఈ రోజు తప్పక చేపల కూరతో తినాలని పెద్దల కాలం నుంచి వస్తున్న ఆనవాయితీ. దీంతో గోదావరిఖనిలో తెల్లవారు జామున నుంచే మృగశిర సందడి కనిపించింది. మృగశిర కావడంతో చేపలకు ఉన్న గిరాకీతో సాధారణ రోజుల కంటే అధిక ధరలకు విక్రయించారు. ఐనప్పటికీ స్థానికులు చేపలు కొనేందుకు ఎగబడ్డారు. ఇక ఇంటింటా పచ్చి చేపల పులుసు వంటకాలు ఘుమ ఘుమలాడాయి.

## 1987-88 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం....




**విద్య బుద్ధులు నేర్పిన గురువులకు సన్మానం.**

**37 సంవత్సరాల క్రితం స్మృతులను జ్ఞాపకాలను నెమరవేసుకున్న విద్యార్థులు.**

**పూర్వ విద్యార్థులందరికీ మెమొంటోల ప్రదానం.**

**యాదాద్రి భువనగిరి జిల్లా జూన్ / 08 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1987-88 పదోవ తరగతి బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని బోమ్మలరామరం మండలం మర్యాల గ్రామంలో ఇదే బ్యాచ్ కు చెందిన గుండు ముత్తయ్య గౌడ్ వ్యవసాయ క్షేత్రంలో ఆయన అధ్యక్షతన నడుమ ఆదివారం రోజు ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమాన్ని మర్యాల గ్రామ మాజీ సర్పంచ్ చీర శ్రీశైలం నేతృత్వంలో కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ 37 సంవత్సరాల తరువాత ఒకచోట చేరి గత స్మృతులను జ్ఞాపకాలను గుర్తుచేసుకొని కుటుంబ సభ్యులతో కలిసి ఇలాంటి సమ్మేళనం జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులు వారు చదువుకునే రోజుల్లో గడిపిన రోజులను గుర్తు చేసుకుని నెమర వేసుకోవడంతో పాటు ఒకరినొకరు ఆప్యాయతల మధ్య పరిచయం చేసుకోవడం జరిగింది. అనంతరం విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు శాలువాలతో ఘనంగా సత్కరించడం జరిగింది. 1987-88 బ్యాచ్ పూర్వ విద్యార్థులందరికీ మెమొంటోళ్లను అందజేశారు. విద్యార్థినీ విద్యార్థులు వారు చదువుకున్న రోజుల్లో కొన్ని సంఘటనాలను యోగ క్షేమాలను అడిగి తెలుసుకుని చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో ముఖ్యంగా ఆ గ్రామ విద్యార్థినిలు భరతనాట్యం , కూచి పూడి , కథకళి వంటి కార్యక్రమాలు పూర్వ విద్యార్థులను ఆకర్షించాయన్నారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో పూర్వ విద్యార్థులందరు వారి వారి కుటుంబ సభ్యులతో కలిసి సాయంత్రం వరకు సంతోషంగా గడిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు టీయూడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండు ముత్తయ్య గౌడ్ , యాదగిరిగుట్ట దేవస్థానం ఏఈవో జీ రఘు , ఎల్ఐసి ఏజెంట్ ఆర్ వెంకటయ్య , కోట చంద్రమౌళి (సీఎం) , సత్తిరెడ్డి , శశినాద్ , ఆర్ శ్రీనివాస్ , షిక్కా గణేష్ , పూర్వ విద్యార్థినిలు నీలిమ (యుఎస్ఐ) , ఉమా కాత్యాయని , శ్రీలత , రాధిక , వసుధ , గురువులు విద్యావతి అందాలు తదితరులు పాల్గొనడం జరిగింది.

## గిరి ప్రదక్షిణలో పాల్గొన్న ప్రభుత్వ విప్



**ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య.**

**యాదాద్రి భువనగిరి జిల్లా జూన్ / 08 / మన వార్త జిల్లా ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్ర ప్రముఖ పుణ్య క్షేత్రం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ఆలయం కొండ చుట్టూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య వారి సతీమణి బీర్ల ఫౌండేషన్ చైర్ పర్సన్ అనిత గిరిప్రదక్షిణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా స్వామివారి పాదాల వద్ద పూజలు చేసిన తర్వాత శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి స్వాతి జన్మనక్షత్రాన్ని పురస్కరించుకొని ఆదివారం రోజు ఉదయం 5 గంటల 30 నిమిషాలకు యాదగిరిగుట్టలో గిరి ప్రదక్షిణలో పాల్గొన్నారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలకగా దర్శనం చేసుకుని అనంతరం అర్చకులు వేద ఆశీర్వచనం చేయగా..ఆలయ అధికారులు స్వామి వారి లడ్డు ప్రసాదాన్ని అందజేశారు. ఈ గిరి ప్రదక్షిణ కార్యక్రమంలో వేలాది మంది భక్తులు భజనలు కీర్తనలతో యాదగిరిగుట్ట గిరిలు మారుమోగాయి.

## బంగారు రుణాలపై ఆర్బీఐ కీలక ప్రకటన...



**యాదాద్రి భువనగిరి జిల్లా జూన్ / 08 / మన వార్త జిల్లా ప్రతినిధి**

బంగారం తాకట్టు రుణాల పై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆర్బీఐ , శనివారం రోజు తుది మార్గదర్శకాలను విడుదల చేసింది. ముఖ్యంగా రూ. 2.5 లక్షల లోపు రుణాలపై లోన్ టు వాల్యూ (ఎల్టీవీ) నిష్పత్తిని 75 శాతం నుండి 85 శాతానికి పెంచుతూ కీలక మార్పులు చేసింది. అయితే రుణాల రిస్క్‌ను తగ్గించేందుకు అనేక నియంత్రణలను కూడా కలుపుకొంది. ఆర్బీఐ బంగారం , వెండి తనఖాపై రుణం మార్గ దర్శకాలు 2025' ప్రకారం.ఇందుకోసం ఇండియన్ బులియన్ అండ్ జువెలర్స్ అసోసియేషన్ లిమిటెడ్ లేదా సెబీ నియంత్రణలోని కమోడిటీ ఎక్స్ సేంజ్ ధరలను ప్రామాణికంగా తీసుకోవాలి. గడిచిన 30 రోజుల ముగింపు ధరల సగటు లేదా క్రితం రోజు ముగింపు ధరను ఇందుకు పరిగణనలోకి తీసుకోవాలి. తనఖా బంగారం యాజ మాన్యంపై సందేహాలున్నప్పుడు రుణం మంజూరు చేయరాదు. ఆర్బీఐ తాజా మార్గదర్శకాల ప్రకారం..తనఖా పెట్టే బంగారానికి రుణగ్రహీతే అసలైన యజమాని అని ధ్రువీకరించే పత్రం లేదా రశీదును కోరాలి. రశీదు లేని పక్షంలో పూచీకత్తుగా సమర్పిస్తున్న లోహానికి తానే అసలైన యజమాని అని తెలిపే స్వీయ ప్రకటిత సెల్ఫ్ డిక్లరేషన్ , పత్రాన్ని తీసుకోవాలి. యాజమాన్యం నిర్ధారణ తప్పనిసరి తనఖా పెట్టే బంగారం మీద రుణగ్రహీ తకే హక్కు ఉందని రుజు వయ్యే పత్రాలు తప్పని సరిగా సమర్పించాలి. అవసరమైతే స్వీయ ప్రకటి త పత్రం తీసుకోవాల్సి ఉంటుంది. రుణగ్రహీత పేరునే ఆస్తిగా లేనిపక్షంలో రుణం మంజూరు చేయరాదు.

## మంత్రి అడ్లూరిని కలిసిన ప్రణవ్..

**జమ్మికుంట, జూన్ 08( మన వార్త ప్రతినిధి ):**



ఆదివారం జరిగిన మంత్రివర్గ విస్తరణలో మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన ధర్మపురి శాసన సభ్యుడు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను ఆయన నివాసంలో హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు.కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల వారికి సమన్యాయం పాటిస్తూ మంత్రివర్గ విస్తరణ చేసిందని,రాష్ట్రంలోనైనా దేశంలోనైనా కాంగ్రెస్ పార్టీ ద్వారానే అన్ని వర్గాల వారికి సమన్యాయం చేస్తుందని మరొకసారి రుజువైందని వారు అన్నారు.ఈ సందర్భంగా నూతనంగా మంత్రివర్గంలో చోటు దక్కించుకున్న వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## మంత్రి వర్గ విస్తరణలో సామాజిక సమీకరణాలకు ప్రాధాన్యం కల్పించినట్లుగా

### స్థానిక ఎన్నికలను చట్టబద్ధంగా,42 శాతం రిజర్వేషన్లతో నిర్వహించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి



**భవిష్యత్లో విస్తరణ జరుగనున్న మరో మూడు మంత్రి పదవుల్లో ,నామినేటెడ్ పోస్టుల్లో ఇదే విధంగా సామాజిక సమీకరణలతో విస్తరణ జరుపాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి,**

**పొలాస నరేందర్ అధ్యక్షులు బీసీ సాధికారిత సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా,**

**వేములవాడ , జూన్ 08 (మన వార్త ప్రతినిధి నందు రావు)**

ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న మంత్రివర్గ విస్తరణ ఎట్టకేలకు ఆదివారం రోజు రాజ్ భవన్లో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ మధ్యాన్నం 12.19 గంటలకు ముగ్గురు ఎమ్మెల్యేలను మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేయించారని,సామాజిక వర్గానికి చెందిన వాకిటి శ్రీహరి బీసీ ముదిరాజ్,ఎస్సీ మాల సామాజిక వర్గానికి చెందిన గడ్డం వివేక్,ఎస్సీ మాదిగ సామాజిక వర్గానికి చెందిన అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పెర్లను ఖరారు చేసిన అధిష్టానం కు బీసీ సాధికారిత సంఘం పక్షాన ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు పొలాస నరేందర్ ధన్యవాదాలు తెలిపారు.త్వరలో మరో ముగ్గురికి మంత్రి పదవులు కట్టబెట్టాల్సి ఉన్నందున,అట్టి మంత్రి పదవులను కూడా సామాజిక వర్గానికే కేటాయించాలని,అంతే కాకుండా బీసీ జనాభా దామాషా ప్రకారం ప్రభుత్వ నామినేటెడ్ పోస్టుల భర్తీ లో కూడా బీసీ జనాభా ప్రాతిపదికన అవకాశాలు కల్పించాలని,స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ చట్టబద్ధంగా,శాస్త్రీయంగా,పారదర్శకంగా,పటిష్టవంతంగా,సంపూర్ణంగా ఎన్నికలు నిర్వహించాలని పొలాస నరేందర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. నేడు జరిగిన మంత్రి వర్గ విస్తరణలో సామాజిక సమీకరణలకు ప్రాధాన్యం ధక్కిందంటే అది నిజంగా అట్టడుగు బడుగు బలహీన వర్గాల,దళిత వర్గాల విజయమే నని నరేందర్ అన్నారు.

## తెలంగాణలో నాలుగు రోజులు వర్షాలు..ఎల్లో అలెర్ట్ జారీ..!!




**యాదాద్రి భువనగిరి జిల్లా జూన్ / 08 / మన వార్త జిల్లా ప్రతినిధి**

రాబోయే నాలుగు రోజులు తెలంగాణ వ్యాప్తంగా వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. శనివారం (జూన్7) నుంచి జూన్ 11 వరకు నాలుగు రోజులు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఉరుములు , మెరుపులు , ఈదురు గాలులతో కూడిన వానలు పడతాయిన ఐఎండీ అంచనా వేసింది. ఐఎండీ తెలిపిన వివరాల ప్రకారం..రాష్ట్రంలోని అన్ని జిల్లాలో ఉరుములతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఉష్ణోగ్రతలు 36 డిగ్రీలకంటే తక్కవ నమోదు అయ్యే అవకాశాలున్నాయి. దీంతో ఎండవేడిమి నుంచి ప్రజలకు కొంత ఉపశమనం దొరకనుంది.హైదరాబాద్ నగరం విషయంలో ఈ నాలుగు రోజులు వాతావరణం కూల్ గా ఉంటుందని తెలిపింది. ఆకాశం మేఘావృతమై ఉంటుందని అంచనా వేసింది. మంగళవారం (జూన్10) వరకు వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని అంచనావేసింది. వర్షం తోపాటు ఈదురుగాలుల కూడా వీస్తాయని వాతావరణ శాఖ తెలిపింది.

## బాక్స్ క్రికెట్,క్రికెట్ కోచింగ్ సెంటర్ ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి



**క్రీడలు మానసిక ఉల్లాసం తో పాటు శారీరక దృఢత్వం కలిగిస్తాయి - మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి**

**గజ్వేల్ జూన్ 08 (మన వార్త ప్రతినిధి జీ మురళి )**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ సంగాపూర్ రోడ్డులో ఐఓసీ గ్రౌండ్ పక్కన గర్ల్స్ ఎడ్యుకేషన్ హబ్ దగ్గర నూతనంగా ఏర్పాటు చేసిన బాక్స్ క్రికెట్ అండ్ కోచింగ్ సెంటర్ ను ఆదివారం గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడి పల్లి భాస్కర్ కాంగ్రెస్ శ్రేణులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి మాట్లాడుతూ యువత క్రీడల్లో రాణించాలని క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శరీర దారుఢ్యం కలిగిస్తాయని, గజ్వేల్ లో చక్కటి బాక్స్ క్రికెట్ మినీ స్టేడియం ప్రారంభించిన నిర్వాహకులను అభినందించారు, విద్యార్థిని విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని ఎంవీపీ హిట్టర్ జోన్ నిర్వహకులైన నవీన్, వినయ్, ఏం ఎస్ యాదవ్, సాయి ప్రకాష్, లను అభినందించి గజ్వేల్ మరియు పరిసర ప్రాంతాల ప్రజలకు చక్కటి అవకాశమని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మోహన్నగారి రాజు, ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్ నాయకులు గాడిపల్లి శ్రీనివాస్, సుభాష్ చంద్రబోస్, ఉడెం శ్రీనివాస్ రెడ్డి, వంటేరు కొండల్ రెడ్డి,నాగరాజు నేత, జంగం రమేష్ గౌడ్, లక్ష్మారెడ్డి, ఇక్బాల్,సురేష్, అజ్గర్, సబ్బని నరేష్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు , క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు

## తాళ్ళపెల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల గేటుకు కేరళ మోడల్ ప్రవేట్ పాఠశాల ప్లెక్సీలు..




**-ఇల్లంతకుంట కేరళ మోడల్ హై స్కూల్ గుర్తింపు రద్దు చెయ్యాలి, పాఠశాల యాజమన్యం పై తగిన చర్యలు తీసుకోవాలి..**

**-ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మంద అనిల్ కుమార్ డిమాండ్..**

**ఇల్లంతకుంట జూన్ 08 (మన వార్త ప్రతినిధి):** ఇల్లంతకుంట మండలంలోని తాళ్ళపెల్లి గ్రామ ప్రాథమిక పాఠశాల గేట్ కి ఇల్లంతకుంట "కేరళ మోడల్ హై స్కూల్ " ప్లెక్స్ కట్టడం పై స్పందించని అధికారులు.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మంద అనిల్ కుమార్ ఆదివారం రోజున ఒక ప్రకటనలో అగ్రహం వ్యక్తం చేశారు.అనంతరం అనిల్ మాట్లాడుతూ ఇల్లంతకుంట మండల కేంద్రానికి చెందిన కేరళ మోడల్ హై స్కూల్ ప్రభుత్వ పాఠశాలలు టార్గెట్ గా విద్యార్థులను చెరుపించుకుంటున్న పరిస్థితి అన్నారు.ప్రభుత్వాలు మారుతున్న ఈ ప్రవేట్ పాఠశాల యాజమాన్యం తీరు మాత్రం మార్చుకోవటం లేదు.అధికారులు చెప్పిన పట్టించుకోకపోవటం విద్యార్థులతో,వారి తల్లిదండ్రులతో దురుసుగా ప్రవర్తిస్తారు అని యాగ్దేవ చేశారు.పలు మార్లు పై అధికారుల దృష్టికి తీసుకెళ్లినా అప్పటిమందేమే అన్నట్లుగా వ్యవహరిస్తున్నారన్నారు.గతంలో యూనిఫామ్స్,బుక్స్ అమ్ముతూ అడ్డంగా దొరికిపోయారు.(తక్షణమే కేరళ మోడల్ స్కూల్ తగిన చర్యలు తీసుకోని పాఠశాల గుర్తింపు రద్దు చేయాలని డిమాండ్ చేశారు).మరో సారి ప్రవేట్,కార్పొరేట్ పాఠశాలలు ఇలా వ్యవహరిస్తే పాఠశాల పై భౌతిక దాడులకు వెనుకడము అని హెచ్చరించారు.

## దశరథ్ నాయక్ ముందస్తు అరెస్ట్ బగ్గుమన్న గిరిజన సంఘాలు




**-రేవంత్ సర్కార్ మాయ మాటలు చెప్పి గిరిజనులను మోసం చేసింది...**

**-దశరథ్ నాయక్...**

**కడ్తాల్. జూన్ 8 (మన వార్తా ప్రతినిధి)** రేవంత్ సర్కార్ అధికారంలోకి రాకముందు అనేక మాయ మాటలు చెప్పి గిరిజనులను మోసం చేసిందని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ అన్నారు.కాంగ్రెస్ సర్కార్ గిరిజనులకు ఇచ్చిన హామీలలో ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని మండిపడ్డారు.తమకు ఇచ్చిన హామీలు నెరవేర్చేంతవరకు న్యాయపోరాటం చేస్తామని అన్నారు.ఆదివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రాష్ట్ర స్థాయిలో జరుగుతున్న గిరిజన సమావేశానికి హాజరుకావడానికి వెళుతున్న దశరథ్ నాయక్ ను కడ్తాల్ పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు. తనను అరెస్టు చేసినంత మాత్రాన ఉద్యమం ఆపి ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు.

## గొల్లగూడెంలో మేళతాళాలతో బోనాల జాతర



**బోనాల జాతరలో పాల్గొన్న. గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు.**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూన్ 8 (మన వార్త ప్రతినిధి )**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. సుజాతనగర్ మండల కేంద్రంలోని. గొల్లగూడెం గ్రామంలో ముత్యాలమ్మ గంగమ్మకు బోనాలు సమర్పించుకున్న గొల్లగూడెం గ్రామస్తులు ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ వారు మాట్లాడుత ఈరోజు గంగమ్మ కి ముత్యాలమ్మ కి బోనాల సమర్పించుకున్నామని ప్రతి సంవత్సరం జూన్ మొదటి వారంలో ఈ జాతర జరుపుకుంటామని ఈ కార్యక్రమాన్ని గ్రామ ప్రజలు అందరూ కలిసి మేళ తాళాలతో ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి పసుపు కుంకుమ నైవేద్యం సమర్పించుకొని సకాలంలో వర్షాలు పడి పంట మంచిగా ఉండాలని ఆ దేవుని వేడుకుంటాం ఇది మా పూర్వీకుల నుంచి వస్తుందని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు వీర్ల సత్యం,వీర్ల వసంత,బండారి రాంబాబు, బండారి నాగరాజు, జక్కుల వసంత,వీర్ల లింగేష్ కసనబోయిన ప్రసాద్, తంగల వెంకటరాజు,కాట్రల్ రాములు, కాట్రేవుల మల్లయ్య, జంగిలి సంపత్, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ కే ఎన్ ఆర్ కళాశాల విద్యార్థుల సిల్వర్ జూబ్లీ



**మల్యాల, జూన్ 08(మన వార్త ప్రతినిధి)**

జగిత్యాల శ్రీ కానుగంటి నారాయణరావు డిగ్రీ కళాశాలలో 1997- 2000 సంవత్సరంలో డిగ్రీ పూర్తి చేసిన బీకాం విద్యార్థులు ఆదివారం సిల్వర్ జూబ్లీ వేడుకలు నిర్వహించారు. కళాశాలలో వారికి విద్యాబుద్ధులు నేర్పిన అప్పటి అధ్యాపకులను కూడా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారంతా అప్పటి సంఘటనలను నెమరు వేసుకున్నారు. అధ్యాపకులు తమ అనుభవాలను విద్యార్థులతో పంచుకున్నారు. అనంతరం తమకు విద్యాబుద్ధులు నేర్పిన అధ్యాపకులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో అప్పటి డిగ్రీ కళాశాల అధ్యాపకులు రాయికల్ మాజీ మున్సిపాలిటీ చైర్మన్ మోర హనుమండ్లు, అధ్యాపకులు చెన్నమనేని రాజేశ్వరరావు, చెన్న గణేష్,లక్ష్మణ్, నరేందర్, డాక్టర్ అర్వపల్లి రాజేశ్వర్, అవారి శంకరయ్యలతో పాటు, ఉద్యోగ, వ్యాపార, విద్య వివిధ ప్రాంతాల్లో స్థిరపడ్డ అప్పటి విద్యార్థులందరూ పాల్గొన్నారు.

## మంత్రి గడ్డం వివేక్ కు శుభాకాంక్షలు తెలిపిన రాజభద్రయ్య



**హసన్ పర్తి జూన్ 08(మనవార్త ప్రతిని):**తెలంగాణ రాష్ట్ర కేబినెట్ లో నూతన మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామికి టీపీసీసీ ఎస్సీ విభాగం ఉపాధ్యక్షులు బందెల రాజభద్రయ్య శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం హసన్ పర్తి మండల కేంద్రంలో రాజభద్రయ్య 'పత్రిక సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా రాజభద్రయ్య మాట్లాడుతూ మంత్రివర్గ విస్తరణలో సామాజిక న్యాయానికి పెద్దపీట వేసి వివేక్ వెంకటస్వామి, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ లకు కూడా మంత్రి పదవి,డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రు నాయక్ కు డిప్యూటీ స్పీకర్ పదవి ఇచ్చినందుకు సీఎం రేవంత్ రెడ్డికి రాజభద్రయ్య కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో సామాజిక న్యాయానికి కొదవలేదని మరోసారి రుజువైందని అన్నారు. సామాజిక న్యాయానికి పెద్దపీట వేస్తూ చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్న ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్, సీఎం రేవంత్ రెడ్డి,టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ లకు రాజభద్రయ్య ధన్యవాదాలు తెలిపారు.

## గోపినాథ్ అకాల మరణం బాధాకరం




**-మాజీ చీఫ్ విప్, మాజీ శాసనసభ్యులు దాస్యం వినయ్ భాస్కర్**

**హనుమకొండ జూన్ 08(మనవార్త ప్రతినిధి):**భారత రాష్ట్ర సమితి పార్టీ కుటుంబ సభ్యులు, జూబ్లీహిల్స్ శాసనసభ్యులు మాగంటి గోపీనాథ్ అకాల మరణం ఎంతో దురదృష్టకరం,బాధాకరమని వారికి భారత రాష్ట్ర సమితి పార్టీ హనుమకొండ జిల్లా పక్షాన వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నామని ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ శాసనసభ్యులు, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో ఆదివారం ఉదయం వారికి నివాళి కార్యక్రమాన్ని నిర్వహించారు. మాగంటి గోపీనాథ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పుష్పాలు సమర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ మాగంటి గోపీనాథ్ కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని మనస్ఫూర్తిగా ఆ భగవంతుని ప్రార్థిస్తున్నామని తెలిపారు. గోపీనాథ్ మరణం పార్టీ కి తీరని నష్టమనిఅన్నారు. కేసీఆర్ ఒక సైనికున్ని కోల్పోయారని ఆవేదనను,బాధను వ్యక్తం చేశారు. గోపీనాథ్ మూడుసార్లు శాసనసభ్యులుగా. జూబ్లీహిల్స్ నియోజకవర్గం ప్రజలకు ఎంతగానో సేవ చేశారని,తనను నమ్ముకున్న పార్టీ శ్రేణులకు సైతం అండగా నిలిచారని అన్నారు. గోపీనాథ్ తో తాను సైతం గతంలో శాసనసభ్యులుగా పనిచేశానని గుర్తు చేశారు. కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గ కోఆర్డినేటర్ పులి రజనీకాంత్,సీనియర్ నాయకులు జానకి రాములు, డివిజన్ అధ్యక్షులు సదాంత్, ఖలీల్,చందర్,నాయకులు ఇమ్మడి రాజు,శ్రీధర్,ఇస్మాయిల్,సుధాకర్, రవి, ప్రశాంత్,రాకేష్ యాదవ్, వినీల్, స్నేహిత్. తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో విద్య నాణ్యమైనది ఆర్థిక భారం లేని విద్య




**కార్పొరేటర్ కావటి కవిత**

**వరంగల్ జూన్ 08(మనవార్త ప్రతినిధి):**బడి ఈడు పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని తద్వారా అనుభవం గల ఉపాధ్యాయులు చక్కటి పర్యావరణము విద్య బోధన క్రీడలు వంటి సౌకర్యాలు గల ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని. ఈ అవకాశాన్ని ప్రజలందరూ ఉపయోగించుకొని ప్రైవేట్ పాఠశాలల్లో చేర్పించి ఆర్థిక ఇబ్బందులు అనవసరమైన టార్చర్ లేకుండా ఉండేందుకు మీ పిల్లల బంగారు భవిష్యత్తుకు ప్రభుత్వ విద్య ఎంతో శ్రేయస్కారమని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని దిశాయిపేట ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించారు. సామాజిక వేత్త డాక్టర్ పాలడుగుల సురేందర్ మాట్లాడుతూ అప్పులు సప్పులు చేసి ప్రైవేట్ విద్యకు పంపిస్తూ పిల్లలకు అనవసరకు భారం మోపుతూ వారి జీవితాన్ని నాలుగు గోడల మధ్యలో బంధించడం కన్నా ప్రభుత్వ పాఠశాలలో ఆర్థిక ఇబ్బందులు లేకుండా మంచి అనుభవం గల అర్హత గల ఉపాధ్యాయులచే బోధించే నాణ్యమైన ప్రభుత్వ విద్య విద్యార్థులకు మానసిక శారీర ఉల్లాసానికి క్రీడలతో పాటుగా ప్రత్యేక విద్య అందిస్తున్న ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లల్ని చేర్పించాలని ఆర్థిక భారం నుంచి బయటపడేందుకు ఇది చక్కటి మార్గమని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చక్రపాణి ఉపాధ్యాయులు నాగేల్లి సమ్మయ్య వ్యాయామ ఉపాధ్యాయుడు నిశాంత్ యాదవ్,సేవా వెల్ఫేర్ సొసైటీ ఐత ఉషా భాస్కర్, డివైజబుల్ సొసైటీ నిర్వాహకులు, ఆర్పీలు రజిత, ప్రేమలతా,రజినీ, మహిళా సంఘం నేతలు మధ్యాహ్న భోజన బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు అండగా ఆర్థిక సహాయం చేస్తున్న కాంగ్రెస్ లీడర్ డోకూరి ప్రభాకర్ రెడ్డి



**జూన్ 8. మన వార్త ప్రతిని**

గట్టు ఇప్పలపల్లి వాస్తవ్యులుశ్రీమతికోలఎల్లమ్మ. పరమపదించిన విషయము తెలుసుకున్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరు ప్రభాకర్ రెడ్డి వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూదహన సంస్కారాలు నిమిత్తం 3000రూపాయలుగట్టిప్పల్లపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా అందజేయడం జరిగినది. తలకొండపల్లి నియోజకవర్గం లో ఎవరికీ ఎలాంటి ఆపద ఉన్న కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి అట్టి కుటుంబాలకు అండగా ఉండి ఆర్థిక సాయం చేస్తున్నారని ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గాదె రేణు రెడ్డి మిన్నల దామోదర్ మట్ట అంజయ్య శేట్టి రాజశేఖర్ ఆలూరి చంద్రమౌళి ముకురాల నరేందర్ గౌడ్ దేశమని రాములు దేరంగుల శ్రీశైలం ఆలకుంట రామచంద్రయ్య తదితరులు పాల్గొనడం జరిగినది

## ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి



**పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం**

**అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రాధాన్యత క్రమంలో దశలవారీగా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తాం**

**జూన్08బీ హన్మకొండ జిల్లాబీ పరకాల పట్టణం**

**(మన వార్త ప్రతినిధి రమేష్)**

పరకాల పట్టణంలోని 8వ వార్డు సీతారాంపురం,9వ వార్డులో బస్టాండ్ దగ్గర,13వ వార్డులోని సి ఎస్ ఐ కాలనీలో ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ కార్యక్రమంలో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం కొబ్బరికాయ కొట్టి, ఇంటి నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ కాపీలను పంపిణీ చేశారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అన్ని వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని, అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రాధాన్యత క్రమంలో ఇందిరమ్మ ఇండ్లను పంపిణీ చేస్తామని అన్నారు. పేదల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని,ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. లబ్ధిదారులకు విడతల వారీగా రూ. 5లక్షలు అందజేయడం జరుగుతుందన్నారు. అలాగే ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పేదల సొంతింటి కలను కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నెరవేరుస్తుందని అన్నారు. ఉచిత ఇసుకను పంపిణీ చేస్తామని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారులు ఎవరికి ఒక్క రూపాయి ఇవ్వద్దని,ఎవరైనా తీసుకుంటే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు లేని గ్రామాలు లేవని, పదేళ్ల తర్వాత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇండ్లను ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు మహిళా సంఘాల ద్వారా రుణాలు తీసుకోవచ్చని అన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు ఇండ్లను నిర్మించుకోవాలని తెలిపారు.

## ఎదల కోసం తపించిన మహా నేత భగవాన్ దాస్,ఎమ్మెల్యే నాయిని,ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య



**హనుమకొండ జూన్ 08(మనవార్త ప్రతినిధి):**అనుక్షణం పేదల కోసం తపించి నమ్ముకున్న ఆశయం కోసం చివరి వరకు పోరాడి ఆయన ఉద్యమాల్లో ప్రజల సమస్యల పట్ల స్పష్టత ఉండేదని. కమ్యూనిజం యొక్క నిజమైన అర్థాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఆయన నిరంతర కృషి చేశారని భూమి పేదలదే, కార్మికుడే రాజు అనే నినాదాలను ప్రాక్టికల్ గా చూపించిన నాయకుడు భగవాన్ దాస్ ఆయన కుమారుడు బి. ఆర్. లెనిన్ కూడా పితామహుని మార్గంలో కొనసాగుతున్నారు. వామపక్ష ఆలోచనలతో జర్నలిజంలో, ప్రజాసేవలో చురుకుగా ఉన్నారన్నారు. భగవాన్ దాస్ జీవితమే ఓ పాఠశాల. ఆయన చూపిన మార్గం ఇప్పటికీ ప్రజల సమస్యలపై ఎలా స్పందించాలో తెలియజేస్తోంది అని అన్నారు. ఆయన సేవలను గుర్తించుకోవడం మాత్రమే కాదు,ఆ సేవల దిశగా మనం ముందుకు సాగడమే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు,యువజన నాయకులు తోట పవన్,భగవాన్ దాస్ కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

## సంగాయి పల్లి గ్రామం లో స్వామివివేకానందవిగ్రహవిష్కరణ చేసిన నాయకులు



**జూన్ 8 మన వార్తా ప్రతినిధి.**

రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం రాంపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని సంగాయిపల్లి గ్రామంలో స్వామి వివేకానంద యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వామి వివేకానంద విగ్రహవిష్కరణ చేసిన మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజీ ఆచారి, ద్యాప అనం త్ రెడ్డి , మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకురి ప్రభాకర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యట నరసింహ ముదిరాజ్, మాజీ ఎంపీపీ సీఎల్ శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొనడం జరిగింది, అనంతరం జరిగిన బహిరంగ సభలో నాయకులు ప్రసంగిస్తూ యువత స్వామి వివేకానంద భారతదేశంలోని యువతకు రోల్ మోడల్, భారతదేశం యొక్క గొప్పతనాన్ని ప్రపంచ దేశాలు గుర్తించుకునే స్థాయిలో మాట్లాడి మెప్పించారు. యువత వివేకానంద చూపించిన మార్గంలో నడవాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆమన్ గల్ మాజీ జడ్పిటిసి కండే హరిప్రసాద్ , మార్కెట్ కమిటీ డైరెక్టర్లు,మండలంలోని మాజీ సర్పంచులు మాజీ ఎంపిటిసిలు, తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 30 వరకు రేషన్ బియ్యం పంపిణీ...



**ఎలాంటి అపోహలను నమ్మొద్దు జిల్లా కలెక్టర్ హనుమంతరావు.**

**యాదాద్రి భువనగిరి జిల్లా జూన్ / 08 / మన వార్త జిల్లా ప్రతినిధి**

ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా వచ్చే మూడు మాసాలకు సంబంధించిన రేషన్ కోటాను ఈ నెల 30 వ తేది వరకు ఒకేసారి పంపిణీ చేయడం జరుగుతుందని , ఎలాంటి ఆందోళనకు గురి కావద్దని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు నేడు ఒక ప్రకటనలో తెలిపారు. జూన్ , జూలై , ఆగస్టు నెలలకు సంబంధించిన బియ్యం కోటాను రేషన్ దుకాణాల ద్వారా రేషన్ కార్డులు కలిగిన వారు ఒకేసారి పొందవచ్చని అన్నారు. రేషన్ కార్డులు కలిగిన వారు ఎలాంటి ఆందోళన చెందవద్దని తెలిపారు. ఎలాంటి అపోహలకు గురి కావద్దని ఈనెల 30 వరకు చౌక ధరల దుకాణ డీలర్లు మూడు మసాల కోటాను రేషన్ కార్డు కలిగిన వారు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ అన్నారు.

## నిజాయితీ చాటుకున్న విద్యుత్ అధికారి...




**ఇల్లంతకుంట జూన్ 08 (మన వార్త ప్రతినిధి):**

స్థానిక ఇల్లంతకుంట మండల కేంద్రానికి చెందిన విద్యుత్ అధికారి అక్కెం ఎల్లయ్య తమ నిజాయితీని చాటుకున్నారు. ఇల్లంతకుంట మండల కేంద్రంలో స్థానిక విద్యుత్ అధికారిగా విధులు నిర్వహిస్తున్న ఆదివారం రోజున గస్తి చేస్తున్న సమయంలో పర్సు దొరికింది అన్నారు. ఆ పర్సు ఓపెన్ చేసి చూడడంతో అందులో 11వందల రూపాయలు ఆధార్ కార్డు ఉండడంతో ఆ ఆధార్ కార్డు సహాయంతో రహీంఖాన్ పేట గ్రామానికి చెందిన దొంతి శిరీష అని ఉండడంతో వెంటనే రహీంఖాన్ పేట మాజీ సర్పంచ్ కముటం రాములు కనబడడంతో ఆ పర్సును ఆ మహిళకు ఇవ్వమని అతనికి అందజేశారు. ఈ సందర్భంగా ఆ విద్యుత్ అధికారి నిజాయితీ కి మాజీ సర్పంచ్ రాములు పలువురు అభినందించారు.

## యాదాద్రి తిరుమల స్వర్ణగిరి క్షేత్రంలో భక్తుల సందడి...



**వెంకన్న స్వామి కళ్యాణం..చూసి తరించిన భక్తజనులు.**

**యాదాద్రి భువనగిరి జిల్లా జూన్ / 08 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి తిరుమల స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో ఆదివారం రోజు భక్తుల సందడి నెలకొంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఈనెల 12వ తేదీ నుండి పాఠశాలల సెలవులు ముగుస్తున్న నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న దేవాలయాలు కిటకిటాలాడుతున్నాయి. అందులో భాగంగా నేడు స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో నేటి తెల్లవారుజాము నుండి రాత్రి ఏకాంత సేవ వరకు స్వామివారి నిత్య కైంకర్యాలను ఘనంగా నిర్వహించినట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణలు తెలిపారు.


## ఇందిరమ్మ ఇల్లు నిర్మాణ భూమి కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్..



**వేములవాడ , జూన్ 08 (మన వార్త ప్రతినిధి నందు రావు)**

వేములవాడ పట్టణంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయిన లబ్ధిదారుల ఇందిరమ్మ ఇల్లు నిర్మాణ భూమి పూజ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొని భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సాగర0 వెంకటస్వామి నాయకులు కూరగాయల కొమురయ్య, గూడూరి మధు, సూగురి నాగభూషణం దాడి మల్లేశం, తోటరాజు తాటికొండ పవన్, కొండా శేఖర్, అంబాటి చందు, తోటలహరి, బాబున్, బొద్దుల మహేష్, తదితరులు ఉన్నారు.

## ప్రైవేట్ టీచర్లకు అడ్మిషన్ల తంటాలు,టార్గెట్ పూర్తి చేస్తేనే కొలువు



**హనుమకొండ జిల్లా జూన్ 08(మనవార్త ప్రతినిధి):**వెట్టిచాకిరి గతంలో నిరక్షరాశులకు శ్రామిక రంగంలో మాత్రవే ఉండేది కానీ ప్రస్తుతం.గ్రామీణ,పట్టణ ప్రాంతాల్లోని ప్రైవేట్,కార్పొరేట్ పాఠశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులపై అడ్మిషన్ల కత్తి వేలాడుతున్నది.2025-26 విద్యా సంవత్సరానికి గాను ప్రతి ఉపాధ్యాయుడు పిల్లలను చేర్పిస్తేనే కొలువు లేకుంటే కష్టమేనని యాజమా న్యాలు చెబుతుం డడంతో.టీచర్లు పిల్లలకోసం అన్ని గ్రామాల్లో జల్లెడ పడుతున్నారు. పాఠశాలల యాజమాన్య లు టీచర్లను ఉదయాన్నే బస్సులో గ్రామాల్లో వదిలేసి వెళ్లగా.వారు అడ్మిషన్లకోసం ఇంటింటికీ తిరుగుతూ పాట్లు పడుతున్నారు. జిల్లా నుంచి ప్రైవేట్ పాఠశాలల బస్సులు,మండలంలో ని పలు గ్రామాల్లో తిరుగుతున్నాయి.ఇప్ప టికే పలువురు విద్యార్థులు గురుకులాల బాట పడుతుండగా కేవలం ఆర్థికంగా స్థిరపడ్డ వారు మాత్రమే ప్రైవేట్ వైపు మొగ్గ చూపుతున్నారు.టార్గెట్ పూర్తిచేస్తేనే జీతం.ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యలు ఒక్కొక్క టీచర్ కి టార్గెట్ గా అడ్మిషన్లు చేయాల్సిందేనని నిబంధనలు విధిస్తున్నాయి.దీంతో టీచర్లు మార్కెటింగ్ ఏజెంట్ల అవతారం ఎత్తుతున్నారు.మరోవైపు ప్రభుత్వ ఉపాధ్యాయులు బడిబాట పేరిట గ్రామాల్లో తిరుగుతున్నారు.దీంతో అడ్మిషన్లు దొరక్క ఇబ్బందులు పడుతు న్నారు. ప్రైవేట్ ఉపాధ్యాయులకు ఇచ్చే అరకొర జీతాలకు వారితో వెట్టి చాకిరి చేయించుకుంటున్నారని తీరా అడ్మిషన్లు తీసుకొచ్చాగా తల్లిదండ్రులను ఆఫీసు ఈ ఫీజు స్పెషల్ ఫీజు టర్మ్ ఫీజు యూనిఫామ్ పుస్తకాలు బెల్టు బ్యాచ్ వంటివి చెబుతూ తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురి చేస్తూ ఉండడంతో తల్లిదండ్రులు తిరిగి తక్కువ ఫీజు తీసుకునే పాఠశాలలో వైపు మొగ్గ చూపుతున్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల చేపట్టిన ఆచార్య జయశంకర్ బడిబాట కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలలు సైతం ఒకటో తరగతి నుంచి పదవ తరగతి వరకు ఉచితంగా అడ్మిషన్లు ఇవ్వడం నాణ్యమైన విద్య బోధన పుస్తకాలు మధ్యాహ్న భోజనం గల టీచర్లచే విద్యాబోధన 1 నుంచి 5వ తరగతి వరకు ఇంగ్లీష్ మీడియం తరగతులలో బోధన ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న విద్యార్థులకు ఐఐటీలో ప్రాధాన్యత ఇస్తూ ఉండడంతో ఈ సంవత్సరం పదవ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత శాతం ప్రభుత్వ రంగంలో పెరగడంతో ప్రభుత్వ పాఠశాల వైపే గ్రామీణ పట్టణ ప్రజలు ముగుచూపుతున్నట్లు తెలుస్తోంది.

## భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశం



**గంభీరావుపేట జూన్ 8 మనవార్త ప్రతినిధి.**

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం గోరింటాల గ్రామంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు కోడె రమేష్ ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా మండల అధ్యక్షులు కోడె రమేష్ మాట్లాడుతూ ప్రధానమంత్రి మోడీ గత 11 సంవత్సరాలలో ప్రభుత్వం జాతీయ రహదారులు ,వన్ నేషన్ వన్ రేషన్ ఆపరేషన్ సింధూర్ వంటి పలు అభివృద్ధి ప్రజలలోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు వివరించారు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో వార్డ్ మెంబర్ నుండి మొదలుకొని సర్పంచ్ ఎంపీటీసీ జెడ్పిటిసి ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ నాయకులు కాషాయం జెండాను రెపరెపలాడే విధంగా ప్రతీ కార్యకర్త కంకణ బద్ధుడై కృషి చేయాలని కోరారు . ఈ కార్యక్రమంలో నాయకులు రవీందర్, సత్యనారాయణ, రాజు, వినీత్, గోవర్ధన్ రెడ్డి, అరుణ్, సాయి గౌడ్. సాయి కిరణ్ ,ప్రశాంత్ గౌడ్, విగ్నేష్ గౌడ్, ఎక్కల దేవిచంద్రం, శ్రీనివాస్ చారి, నర్సింలు, హరీష్ ,రంగు దేవరాజు ,నరేష్, సంతోష్, మహేష్ , మధు, నవీన్ కార్యకర్తలు పాల్గొన్నారు

## మంత్రివర్గ విస్తరణ చేస్తున్న ప్రభుత్వం విద్యాశాఖకు ప్రత్యేక మంత్రి నియమించేనా..



**జమ్మికుంట,08( మన వార్త ప్రతినిధి):**మంత్రివర్గంలో విద్యాశాఖకు మంత్రి నియమించాలని బీ ఆర్ ఎస్ వీ విద్యార్థి విభాగండిమాండ్ చేయడం చేసింది.ఈ సందర్భంగా బీ ఆర్ ఎస్ వీ రాష్ట్ర కార్యదర్శి హరీష్ వర్మ అప్పని మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం నర గడుస్తున్న విద్యాశాఖకు మంత్రి నియమించకపోవడం సిగ్గుచేటని ఇప్పటికైనా ఈ మంత్రివర్గ విస్తరణ లో విద్యాశాఖకు ప్రత్యేక మంత్రి ని నియమించి ప్రభుత్వ విద్యను బలోపేతం చేసే దిశగా చర్యలు చేపట్టాలని అధికారంలోకి రావడం కోసం అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన నెలరోజుల్లో లోపే మొదటి సంతకం పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయకపోవడం కోసం సంతకం పెడతానని చెప్పి నేటికీ కూడా విడుదల చేయకపోవడం సిగ్గుచేటని ఇప్పటికైనా పెండింగ్లో ఉన్నటువంటి 6000వేల ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే రిలీజ్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ విద్యను పూర్తిగా నిర్వీర్యం చేసే దిశగా పాలన కొనసాగుతుందని విద్య హక్కు చట్టాన్ని అమలు చేసి నిరుపేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించే దిశగా ప్రవేట్ విద్యాసంస్థలలో 25 శాతం నిరుపేద విద్యార్థులకు విద్యను అందించే విద్య హక్కు చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్ టిఆర్ఎస్వి నాయకులు వోలాల శ్రీకాంత్ గౌడ్, చింతల కౌశిక్, కాత్రేవుల అజయ్, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన గడ్డం వివేక్ వెంకటస్వామి కి అభినందనలు తెలియజేసిన మామిడి హరీష్



**ఇల్లంతకుంట జూన్ 08 (మన వార్తా ప్రతినిధి):**

మాలల రాష్ట్ర ఉద్యమ రథసారథి చెన్నూరు శాసనసభ్యులు డాక్టర్ శ్రీ గడ్డం వివేక్ వెంకటస్వామి ఆదివారం రోజున రాష్ట్ర క్యాబినెట్ లో మంత్రి పదవిని స్వీకరిస్తున్న శుభ సందర్భంగా మామిడి హరీష్ హర్షం వ్యక్తం చేస్తూ ఒక ప్రకటనలో హార్ధిక అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా మామిడి హరీష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధించాలనే తపనతో తెలంగాణ లోని ఉద్యమకారులందరినీ ఏకతాటిపైకి తీసుకొచ్చి గల్లీ నుండి ఢిల్లీ వరకు తెలంగాణ గానాన్ని నినాదాన్ని వినిపించిన తెలంగాణ ఉద్యమ వీరుడు,తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలకపాత్రను పోషించి రాష్ట్రాన్ని సాధించేవరకు ఉద్యమానికి నాయకత్వం వహించిన ఉద్యమ రథసారథి దళితులు అందరూ ఐక్యంగా ఉండాలి అన్నారు.దళితుల్ని విభజించి పాలించవద్దు అంటూ దళితుల ఐక్యత కోసం రాజ్యాంగాన్ని రక్షించుకుందాం రిజర్వేషన్ల ను కాపాడుకుందాం అంటూ లక్షలాది ఉద్యమకారులను ఐక్యం చేసి ప్రభుత్వానికి గలాన్ని వినిపించిన తెలంగాణ దళితుల రాష్ట్ర ఉద్యమాల రథసారథి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ నిజమైన వారసులు పేద బడుగు బలహీన కార్మిక కర్షక వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి కల్పిస్తూ,డాక్టర్ శ్రీ గడ్డం వివేక్ వెంకటస్వామి కి రాష్ట్ర క్యాబినెట్ లో మంత్రి పదవిని స్వీకరిస్తున్న శుభ సందర్భంలో వారికి ఇవే మా హార్దిక అభినందనలు అని తెలియజేశారు.

## ఇందిరమ్మ ఇళ్ల పనులను పరిశీలించిన స్థానిక ఎమ్మెల్యే సత్యం



**మల్యాల, జూన్ 08(మన వార్త ప్రతినిధి )**

మల్యాల మండలం నూకపెల్లి గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్ళ పనులను స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో మాట్లాడుతూ.. ఇంటి నిర్మాణాలను ఆపకుండా త్వరగా పూర్తి చేయాలన్నారు. ప్రభుత్వం బిల్లులను వెంటనే చెల్లిస్తుందని పేర్కొన్నారు. అనంతరం నూకపెల్లి గ్రామంలో జరుగుతున్న ముదిరాజ్ కులస్తుల బోనాల జాతరలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తినిశ్రీనివాస్ మల్లేశ్వరి గౌడ్ , దారం ఆదిరెడ్డి , జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శంకర్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు శనిగారపు తిరుపతి, కనకట్ల జలంధర్, మిలిటరీ శీను, ముద్దం శ్రీనివాస్, మేక లక్ష్మణ్, కంచర్ల లక్ష్మణ చారి , కోరేపు వెంకటేష్, రామగిరి మురళి, మరి లక్ష్మణ్, చెలుమెల్ల భూమేష్ , బండి రవి, పివి రమణ , కంటే అరుణ్, కటుకూరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పోచమ్మ తల్లికి బోనాలు...



**ఇల్లంతకుంట జూన్ 08 (మన వార్త ప్రతినిధి):**

ఇల్లంతకుంట మండలంలోని సోమరంపేట గ్రామంలో ఆదివారం రోజున శాలివాహన సంఘం ఆధ్వర్యంలో గ్రామ పోచమ్మ తల్లికి అనంతగిరి గ్రామ ముత్యాల పోచమ్మ తల్లికి ఘనంగా బోనాలు చేసి మొక్కులు తీర్చుకున్నారు.మహిళలు బోనాలు నెత్తిన పెట్టుకొని డప్పు చప్పుల మధ్య ఊరేగింపుగా వెళుతూ ఆలయం కు చేరుకొని అమ్మవారికి నైవేద్యం సమర్పించి,ఈ యేడు వర్షాలు సంవృద్ధిగా కురిసి పాడి పంటలు బాగా పండాలని కోరుతూ మొక్కుకున్నారు.ఈ కార్యక్రమంలో శాలివాహన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా చెంగిచెర్ల చిన్న క్రాంతి కాలనీ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం



**లి కాలనీ అభివృద్ధికై పాటుపడుతా,. బింగి యోగేష్ యాదవ్.**

**తెలంగాణస్టేట్ బ్యూరో భాస్కర్ చారి, జూన్ 8 మనవార్త.**

గత మూడు సంవత్సరాలుగా జరగని ఎన్నికలను చెంగిచర్ల చిన్న క్రాంతి కాలనీ వాసులు మొత్తం ఏకమై జరిపించడం చాలా శుభసూచకం అని బింగి యోగేష్ యాదవ్ అన్నారు. గత వారం రోజుల క్రితం ముగిసిన కాలనీ ఎన్నికల్లో గెలుపొందిన అధ్యక్ష, కార్యదర్శి,ట్రెజర్ల ప్రమాణ స్వీకారం ఆదివారం నిర్వహించారు.ఈ ప్రమాణ స్వీకారానికి బోడుప్పల్ మాజీ డిప్యూటీ నియర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్, మాజీ కార్పొరేటర్ చందర్ గౌడ్, మాజీ కో-ఆప్షన్ నెంబర్ రంగ బ్రహ్మన్న గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొత్త ప్రభాకర్ గౌడ్, బోడుప్పల్ బిజెపి ఈస్ట్ జోన్ అధ్యక్షులు ఏర్పుల మహేష్ కుమార్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాసాల కుమార్ యాదవ్, కాంగ్రెస్ యువ నాయకులు బింగి యోగేష్ యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ చుట్టుపక్కల కాలనీ వాసులకు రెండుసార్లు కాలనీ ఎన్నికలు జరిగాయి. కానీ చిన్న క్రాంతి కాలనీలో కొన్ని విభేదాల వల్ల నిర్వహించక పోవడంతో కాలనీ వాసులు మొత్తం ఏకమై ఏ ఒక్క రాజకీయ నాయకుని ప్రమేయం లేకుండా ఎన్నికలు ప్రశాంతంగా జరుపుకోవడం చాలా ఆనంద దాయకం. ఎన్నికల్లో గెలుపు, ఓటమిలు సహజం, కాబట్టి ఓడిపోయిన వారు కృంగిపోకుండా,గెలిచిన వారికి సహకరించి కాలునీ అభివృద్ధిలో తోడ్పాటుగా నిలవాలని సూచించారు. కాలనీ అభివృద్ధి విషయంలో గెలుపొందిన కమిటీ సభ్యులు, కాలనీ వాసులను కలుపుకొని సమస్యలపై బోడుప్పల్ అధికారులకు వినతి పత్రాలు అందించినట్లయితే వాటిని నెరవేర్చే దిశగా మా వంతు మేము కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రధానంగా ఉన్నటువంటి డ్రైనేజీ, రోడ్లు, నీటి సమస్యలను పరిష్కరించాలని గెలుపొందిన కమిటీ సభ్యులు నాయకుల దృష్టికి తీసుకువెళ్లారు. దాంతో పాటుగా చిన్న క్రాంతి కాలనీకి కాలనీ బోర్డును ఏర్పాటు చేయాలని కోరారు. నాయకులు సానుకూలంగా స్పందించారు.

## అయ్యా... మా సమస్యలను పట్టించుకోండి..




**లి రోడ్డున పడుతున్న చిరు వ్యాపారులు..**

**జమ్మికుంట, జూన్ 08( మన వార్త ప్రతినిధి):**

నిత్యం రోడ్డు ప్రమాదాలలో ఎంతో మంది గాయలపాలు అవడం, లేదా మృతి చెందడం జరుగుతూనే ఉంది. కానీ అలాంటి ప్రమాదాలు జరగకుండా పోలీసులు కొన్ని చోట్ల జాగ్రత్తలు తీసుకున్నా, వాహనదారులు పట్టించుకోవడమే కరువైపోయారు. మరికొన్ని చోట్ల అటు ప్రజలు ఎన్ని వినతులు ఇచ్చిన పట్టించుకొనే నాధుడే లేరు. అక్షరాల ఇక్కడ అదే జరిగింది. హుజురాబాద్ నియోజకవర్గం జమ్మికుంట, హుజురాబాద్, ఇల్లందకుంట, వీణవంక ప్రాంతాలలో రోడ్డు ప్రమాదాలు ఎక్కడో ఒక చోట తరచు జరుగుతూనే ఉన్నాయి. వీణవంక మండల కేంద్రంలో రోడ్డు పనులు నడుస్తున్నాయి. ఇల్లందకుంట మండల కేంద్రంలో శ్రీ సీతారామ చంద్ర స్వామి ఆలయం సమీపంలో ములమలుపు వద్ద, హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో రోడ్డు దాటే సమయంలో బార్ కేడ్లు లేకపోవడంతో హటాత్తుగా వస్తున్న వాహనదారులకు ప్రమాదం జరిగే అవకాశం ఉంది. జమ్మికుంట పట్టణ కేంద్రంలోని గాంధీ చౌక్ నుండి కొరపల్లి రోడ్డు వెళ్ళే రోడ్డు విస్తీర్ణం, పట్టణంలోని వార్డులలో రోడ్డు విస్తీర్ణం కంటే తక్కువగా ఉండడం వల్ల రోడ్డుపై నివసిస్తున్న చిరు వ్యాపారులు,దుకాణం దారులు అరచేతిలో ప్రాణాలు పెట్టుకొని జీవిస్తున్నారు. గతంలో ఈ రోడ్డు కు వినవంక రోడ్డుకు వెడల్పు కోసం సన్నాహాలు జరిగాయి. పలుమార్లు పోలీసులకు, అధికారులకు పట్టణంలోని ప్రజా సంఘాల నేతలు, మేధావి వర్గాలు, ప్రజా ప్రతినిధులు విన్నవించుకున్న కొద్ది రోజుల వరకు భారి వాహనాలను వేరే దారి గుండ మళ్లించి చేతులు దులుపుకున్నారు. ఇప్పుడు పట్టించుకొనే నాధుడే లేక కథ మళ్లీ మొదటికి వచ్చింది. అయ్యా.. మా సమస్యలను పరిష్కరించండి అంటూ చిరు వ్యాపారులతో పాటు దుకాణాల యజమానులు చేతులెత్తి వేడుకుంటున్నారు.ఏదిఏమైనప్పటికి రోడ్డు ప్రమాదాలలో ప్రాణనష్టం వాటిల్లక ముందే గాంధీ చౌక్ కొరపల్లి రోడ్డులో శాశ్వత పరిష్కారం చేయాలని మేధావి వర్గాలు, ప్రజా సంఘాల నేతలు అధికారులను, పోలీసులను కోరుతున్నారు.

## చేపల మార్కెట్ లో సందడి..



**జమ్మికుంట, జూన్ 08( మన వార్త ప్రతినిధి):**

మృగశిర కార్తె సందర్భంగా జమ్మికుంట లోని చేపల మార్కెట్లో సందడి నెలకొంది. కార్తె మొదటిరోజు ప్రజలు ఎండు చేపల కంటే పచ్చి చేపలను తినటం ఆనవాయితీగా వస్తోంది.మృగశిర అంటే గుర్తుకు వచ్చేది చేపలు. ఈ కార్తె ఆరంభం రోజు చేపలు తినడం ఆనవాయితీగా వస్తుంది.మృగశిర కార్తె తో వర్షాకాలం ప్రారంభమైందటారు. మృగశిర కార్తె రోజున చేపలు తింటే ఆరోగ్యానికి మంచిదని పెద్దలు చెబుతారు. ఆయాసం, ఉబ్బసానికి ఈ చేపలు ఎంతో మేలు చేస్తుంది. వేసవిలో ఉష్ణోగ్రతలతో శరీరంలో వేడి ఎక్కువ ఉంటుందని అది చేపలు తినడం వల్ల దూరం అవుతుందనేది పెద్దలు చెపుతుంటారు. దీంతోపాటు పెరిగిన సమతాల్యం హృదయ సంబంధిత వ్యాధుల నివారణకు చేపలు తినడం మంచిదని అంటారు. రోహిణి కార్తెలో వేడెక్కిన శరీరం చల్లబడేందుకు పోషక విలువలు పొందేందుకు చేపలు తినాలనేది ఆనవాయితిగా వస్తుంది. మృగశిర కార్తె సందర్భంగా చేపల మార్కెట్ కొనుగోలుదారులతో రద్దీ నెలకొంది.రూ ,200 నుండి 600 వరకు చేపల రకాలను బట్టి విక్రయించారు.మృగశిర కార్తె అందులో ఆదివారం కావడంతో అధిక డిమాండ్ రావడంతో వ్యాపారులు ధరలను పెంచి విక్రయాలు జరిపారు.